నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

మంగళవారం 5 డిసెంబర్ 2023
TUESDAY, DECEMBER 5, 2023 | ADILABAD | పేజీలు : 8 PAGES




## కేసీఆర్‌ను కలిసిన అనిల్ జాదవ్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన భారత రాష్ట్ర సమితి(బీఆర్‌ఎస్) ఎమ్మెల్యేలు సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవెల్లిలో ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కేసీఆర్)ను మర్యాద పూర్వకంగా కలిశారు. మొదటగా తెలంగాణ భవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో భేటీ అయ్యారు. అనంతరం తనను కలిసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించినట్లు సమాచారం.

# ప్రగతికి పట్టం

### బోథ్‌లో నాలుగు సార్లు బీఆర్‌ఎస్‌దే విజయం

- వరుసగా మూడోసారి.. అనిల్‌ను ఆదరించిన జనం..
- బీజేపీ ఎంపీ సోయం బాపురావ్ ఘోర పరాజయం



బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**అసెంబ్లీ ఎన్నికల్లో** ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం నుంచి బీఆర్‌ఎస్ ఘన విజయం సాధించింది. గులాబీ పార్టీ అభ్యర్థి అనిల్ జాదవ్ 23023 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఇక్కడి నుంచి పోటీ చేసిన ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు పరాజయం పాలయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి ఆడే గజేందర్ మూడో స్థానంలో నిలిచారు. ఇప్పటి వరకు బోథ్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ నాలుగు సార్లు విజయం సాధించగా వరుసగా మూడుసార్లు గులాబీ పార్టీ అభ్యర్థి విజయం సాధించారు. నియోజకవర్గం ప్రజలు మరోసారి అభివృద్ధికి పట్టం కట్టి బీఆర్‌ఎస్ అభ్యర్థి అనిల్‌జాదవ్‌ను ఆదరించారు.

*- ఆదిలాబాద్, డిసెంబర్ 4(నమస్తే తెలంగాణ)*



తాంసి : విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు (ఫైల్)


మధ్య పేజీలో


# తిరుగులేని 'గిరి'బిడ్డ

### రాజకీయంగా అంచెలంచెలుగా ఎదిగిన కోవ లక్ష్మి



ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

- 1995లో ఎంపీటీసీగా ప్రస్థానం ప్రారంభం
- ఎంపీపీ, సర్పంచ్, ఎమ్మెల్యే, జడ్పీ చైర్‌పర్సన్‌గా సేవలు
- ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో మరోసారి భారీ మెజార్టీతో గెలుపు
- 28 ఏళ్లుగా ప్రజా సేవకు అంకితం
- మాజీ మంత్రి కొట్నాక్‌భీంరావు వారసత్వాన్ని నిలబెడుతూ ముందుకు..

**మాజీ మంత్రి కొట్నాక్ భీంరావు** కుమార్తె కోవ లక్ష్మి.. ప్రజాక్షేత్రంలో విజయానికి చిహ్నంగా నిలుస్తూ తిరుగులేని నాయకురాలిగా పేరు సంపాదించుకున్నారు. తన భర్త సోనే రావు ప్రోత్సాహంతో ఓ చిన్న గ్రామానికి ఎంపీటీసీగా ఎన్నికై తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. అంచెలంచెలుగా.. ఎమ్మెల్యే స్థాయికి ఎదిగి తన తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ తరఫున బరిలో నిలిచి మరోసారి భారీ మెజార్టీతో గెలుపొందారు. 28 ఏళ్లుగా ప్రజా సేవకు అంకితమై ప్రజల అభిమానాన్ని చూరగొంటున్న గిరిబిడ్డపై 'నమస్తే తెలంగాణ' సక్సెస్‌స్టోరీ..

*- ఆసిఫాబాద్, డిసెంబర్ 4*



ఎమ్మెల్యే కోవ లక్ష్మి విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న బీఆర్‌ఎస్ శ్రేణులు (ఫైల్)

# నోటాను నొక్కేశారు..

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 17,327 ఓట్లు
- అత్యధికంగా బోథ్ 2,565.. అత్యల్పంగా ఆదిలాబాద్ 592


.. మధ్యపేజీలో





**నోటా(నన్ ఆఫ్ ది ఎబో)..** ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎవరూ నచ్చనప్పుడు ఓటు వేయడానికి వీలుగా శాశ్వత పరిష్కారం కోసం చూపించిన ఆప్షన్. తద్వారా ఓటరు తమ అసమ్మతిని తెలుపడంతోపాటు ఓటు హక్కును వినియోగించుకున్న వారవుతారు. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా 17,327 మంది నోటా నొక్కారు. ఇందులో బోథ్ నియోజకవర్గంలో 2,565.. ఆదిలాబాద్‌లో 592 మంది వినియోగించుకున్నారు. 2018లో 20,254 మంది ఈ ఆప్షన్‌కు ఎంచుకోగా.. ఈసారి నోటా చాయిస్ తీసుకున్నవారి సంఖ్య తగ్గింది.

*- మంచిర్యాల, డిసెంబర్ 4(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

# 27న సింగరేణి ఎన్నికలు

- తాజాగా తేదీ ఖరారు
- ఇప్పటికే గుర్తుల కేటాయింపు
- ఏర్పాట్లలో యాజమాన్యం
- కార్మిక సంఘాలకు ఓటరు లిస్టు అందజేసిన ఎన్నికల అధికారి
- పదకొండు ఏరియాల్లో 39,748 మందికి ఓటు హక్కు


.. వివరాలు 2లో


**సింగరేణిలో గుర్తింపు** కార్మిక సంఘం ఎన్నికల తేదీ ఖరారైంది. అసెంబ్లీ ఎన్నికలు రావడంతో నిలిచిపోయిన ఈ ప్రక్రియ మళ్లీ మొదలైంది. ఇప్పటికే బరిలో నిలిచిన 13 సంఘాలకు గుర్తులు కేటాయించగా, సోమవారం జరిగిన సమావేశంలో ఈ నెల 27న ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఎన్నికల ప్రత్యేకాధికారి, డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ శ్రీనివాస్ కార్మికుల ఓటరు లిస్టును అందించగా, యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. నేటి నుంచి కార్మిక సంఘాల నాయకులు రంగంలోకి దిగనుండగా, కోల్‌బెల్ట్‌లో ప్రచారం హోరెత్తనున్నది. *- శ్రీరాంపూర్, డిసెంబర్ 4*

